క్లుప్తంగా

ఉపాధి పనుల తనిఖీ



పోతునూరులో ఉపాధి మస్తర్లను తనిఖీ చేస్తున్న ఏపీడీ పురుషోత్తం

దెందులూరు: జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో మేట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు అంకితభావంతో విధులు నిర్వహించాలని అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పురుషోత్తం అన్నారు. మంగళవారం దెందులూరు మండలం పోతునూరులోని ఫీడర్ చానెల్ పని చేస్తున్న ఉపాధి కూలీలను, వారి హాజరును తనిఖీ చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై కూలీల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. మండల ఏపీఓ దశరథ రాంజీ తదితరులున్నారు.

భద్రకాళిని దర్శించుకున్న ఆస్ట్రేలియా యువతి



ఆస్ట్రేలియాకు చెందిన ఐరిస్ ఉంగుటూరు భద్రకాళి మాతను దర్శించుకుంటున్న దృశ్యం

ఉంగుటూరు: ఉంగుటూరు భద్రకాళీ మాతను ఆస్ట్రేలియా నుంచి వచ్చిన ఐరిస్ అనే యువతి దర్శించుకున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన ఐరిస్‌కు భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు, ప్రకృతి మీద పరిశోధన చూస్తూ ఆమె ఇక్కడికి వచ్చింది. ఈ క్రమంలో అమ్మవారిని దర్శించుకుంది. అనంతరం భద్రకాళి మందిరానికి చెందిన గెస్టుహౌస్‌లో విశ్రాంతి తీసుకున్నారు. ఆమెతో పాటు కారు డ్రైవరు, గైడు ఉన్నారు. ఆలయ మర్యాదలతో పాతూరి వంశీ ఆమెను గౌరవించారు.

14 మంది రైతులకు పరిహారం అందజేత

ఉంగుటూరు: నకిలీ మందులు వాడి పంట నష్టపోయిన రైతులకు పరిహారం పురుగుమందు దుకాణదారుడు సత్తిబాబు మంగళవారం అందజేశారు. ఈ పంట ప్రారంభంలో యర్రమళ్లకు చెందిన సత్తిబాబు విక్రయించిన పురుగుమందుల వల్ల పంట దెబ్బతింది. దాంతో ఈ మందులు వాడిన దెందులూరు మండలం, ఉండ్రాజవరానికి చెందిన 11 మంది, ఉంగుటూరుకు చెందిన ముగ్గురు రైతులు నష్టపోయారు. దుకాణదారుడుని బాధిత రైతులు నిలదీశారు. ఈ క్రమంలో ఆ ముందులు అందజేసిన డీలర్లు, యర్రమళ్ల దుకాణదారుడు కలిసి రూ.18 లక్షలు పరిహారాన్ని 14 మంది రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు, నాయకులు గంట సుబ్బారావు, ఏలేటి సురేష్ పాల్గొన్నారు.

సీతారామస్వామికి పవళింపు సేవ

భీమడోలు: గుండుగొలనులోని సీతారామ స్వామి ఆలయంలో కల్యాణోత్సవాల్లో భాగంగా పుష్పయాగం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ కొండ గంగారాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయ పూజారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముగింపు రోజైన మంగళవారం రాత్రి పవళింపు సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను మల్లెపువ్వులతో సుందరంగా అలంకరించి ముస్తాబు చేసారు. తొలుత ఆలయంలో మేళతాళాల నడుమ కోవెల ప్రదక్షిణలు చేసారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు చేసారు.

పంట నష్టం పరిశీలన

దెందులూరు: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని మండలాధికారులు తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య, ఎంపీడీఓ ఏబీపీపీ లక్ష్మి, ఏఓ గద్దె రమేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సూచనలతో గ్రామాల్లో మొక్కజొన్న, వరి, ఇతర పంటలు నష్టపోయిన రైతులు, భూమి విస్తీర్ణం, పంట వివరాలను నమోదు చేసుకుంటున్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు మాట్లాడుతూ బాధిత రైతులు గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రంలో వివరాలు తెలియజేయవచ్చని సూచించారు.

దీనజనోద్ధరణకు జగ్జీవన్‌రామ్ కృషి

గణపవరం: గణపవరం డిగ్రీ కాలేజిలో ఎన్‌ఎస్ఎస్, చరిత్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం బాబూ జగ్జీవన్‌రామ్ 115వ జయంతి, వర్ధమాన మహావీర్ జయంతిని నిర్వహించారు. ప్రిన్సిపల్ నిర్మలకుమారి జగ్జీవన్‌రామ్ దీనజనోద్ధరణకు చేసిన కృషిని వివరించారు. మహావీరుడు జైనమత అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ మధురాజు, నాక్‌కో ఆర్డినేటర్ టి.అక్కిరాజు, డీవీవీ చినసత్యనారాయణ, స్వరూపరాణి, శ్రీనివాసరావు, చైతన్య, రమేష్ పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- బువ్వనపల్లి, పూళ్లలో ఘనంగా ఆసరా సంబరాలు



పూళ్లలో మహిళలకు ఆసరా చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



బువ్వనపల్లి సభకు హాజరైన లబ్ధిదారులు

నిడమర్రు: రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఆసరా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం బువ్వనపల్లి మిర్చి యార్డు వద్ద 3వ విడత చెక్కుల పంపిణీ పండుగ వాతావరణంలో జరిగింది. ఈ సదంర్భంగా బువ్వనపల్లి, ఎనికేపల్లి, అడవికొలను, బావాయిపాలెం, చానమిల్లి, క్రొవ్విడి, సిద్ధాపురానికి చెందిన డ్వాక్రా సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముందుగా 499 గ్రూపులకు చెందిన 4,919 మంది లబ్ధిదారులకు రూ.4.78 కోట్ల విలువైన చెక్కులను ఎమ్మెల్యే వాసుబాబు వారికి అందించారు.

మహిళ సాధికారతే లక్ష్యంగా పథకాలు

భీమడోలు: మహిళా సాధికారతే లక్ష్యంగా దేశంలో మునుపెన్నడూ లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తూ అక్కాచెల్లెమ్మల కళ్లల్లో ఆనందాన్ని నింపిందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. పూళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం వైఎస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమంలో భాగంగా 338 మంది డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.2,56,22,062 చెక్కులను ఎమ్మెల్యే వాసుబాబు చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పూళ్ల సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వాసుబాబు మాట్లాడుతూ మహిళ సంక్షేమానికి కట్టుబడిన వైసీపీ ప్రభుత్వం పథకాలు నేరుగా వారికే అందిస్తున్నట్టు తెలిపారు. మహిళలను లక్షాధికారులను చేయడమే సీఎం జగనన్న లక్ష్యమని అన్నారు. చంద్రబాబు ఎన్నికల్లో రుణమాఫీ చేస్తానని గద్దె నెక్కి ఇచ్చిన హామీలన్నింటికి బుట్ట దాఖలాలు చేసారన్నారు. డాక్టర్ బాబూజగ్జీవన్ రామ్, బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నకు మహిళల ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు, పచ్చమీడియా దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. తొలుత సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో భీమడోలు ఎంపీపీ కనమాల రామయ్య, ఎంపీడీవో జీఎల్ఎన్‌వీ రాఘవన్, డీసీసీబీ డైరెక్టర్ కందుపాటి శ్రీనివాస్, తహసీల్దార్ షంషూద్దీన్, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, కోడూరుపాడు, దుద్దేపూడి సర్పంచులు మానుకొండ నాగేశ్వరరావు, నీలం శ్రీను, ఎంపీటీసీలు గొండు కృష్ణ చైతన్య, పోల్నాటి శ్రీను, రాష్ట్ర కార్యదర్శి ముల్లగిరి జాన్సన్, పూళ్ల ఉపసర్పంచ్ పెద్దిరెడ్డి హరిబ్రహ్మానాయుడు, మండల సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా, ఎఎంసీ వైఎస్ చైర్మన్ పులిచర్ల వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, నాయకులు గుడివాడ రామాంజనేయులు, బొల్లారపు పవన్, పుప్పాల బుజ్జులు డోకల శ్రీను, తదితరులున్నారు.

దేశానికే ఆదర్శంగా పొదుపు సంఘాల మహిళలు

నిడమర్రు: రాష్ట్రంలోని పొదుపు సంఘాల మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే వాసుబాబు కొనియాడారు. మంగళవారం బువ్వనపల్లిసభలో ఆయన మాట్లాడుతూ మన పొదుపు సంఘాల పనితీరును ఇతర రాష్ట్రాలు పరిశీలిస్తున్నాయన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బ్యాంక్‌లతో మాట్లాడి వడ్డీ శాతాన్ని తగ్గించేలా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య బలిజ కార్పొరేషన్ శెట్టి అనంత లక్ష్మి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు వెజ్జు వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, మండల వైసీపీ కన్వీనర్ సంకు సత్యకుమార్, మండల సచివాలయాల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, వైస్ ఎంపీపీ పమయం వీరరాఘవులు, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు పుప్పాల మెహర్‌కుమార్, సర్పంచ్‌లు కిలారి సత్యవతిరవిబాబు, నద్యాల ప్రసాదు, ముత్యాల సుజాత, డి. ఝాన్సీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు సంకు శ్రీనివాసరావు, ధనుకొండ బుజ్జి, నాగిశెట్టి సుబ్బయ్య, గంధం సుభాష్, పాపోలు సుబ్బారావు, సిరపారపు శ్రీను, ఎంపీటీసీలు మజ్జి శ్రీను, వలపు రాజేశ్వరి, ముత్యాల సుబ్బయ్య, కొత్తల సింహాచలం, ఎంపీడీవో పీవీవీ ప్రకాష్, ఏపీఎం జి. రాజశ్రీ పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధికి పథకాలు దోహదం



పెదపాడు మండలంలోని కొక్కిరపాడులో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదపాడు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేదల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నాయని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదపాడు మండలంలోని కొక్కిరపాడులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. కొక్కిరపాడులో కార్యకర్తలు నాయకులు అబ్బయ్యచౌదరికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రజలకు ప్రభుత్వం అందించిన పథకాలను వివరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలు నిర్మించాలని, గృహనిర్మాణానికి సంబంధించిన బిల్లులు అందించాలని స్థానికులు కోరారు. అధికారులను పిలిచి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నారని అన్నారు. పథకాలను పొందుతున్న వారంతా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతున్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు హాజరు కాకపోవడంతో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి వారిపై మండి పడ్డారు. హౌసింగ్ ఇళ్ల నిర్మాణంలో పురోగతి లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. సర్పంచ్ మరీదు రెడ్డియ్య, ఎంపీటీసీ వీరంకి బుజ్జి, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు విజయబాబు, మండల కన్వీనర్ కామిరెడ్డి నాని, సచివాలయాల మండల కన్వీనర్లు అక్కినేని గోపీ చంద్ర దుర్గాప్రసాద్, కట్టా ఏసుబాబు, ఏలూరు డివిజన్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలా నవ కాంతం, నాయకులు సంబంగి శ్రావణ్‌కుమార్, వట్రపు కోటిరెడ్డి, కలపర్రు ఎంపీటీసీ కంభాల నాగరాజు, కిడిమి గోవిందరావు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి



రామశింగవరం ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను సత్కరిస్తున్న మండల అధికారులు, నాయకులు

పెదవేగి : జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని పెదవేగి ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్ నాగరాజు అధ్యక్షతన ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణంలో డ్వాక్రా సంఘాల తరుపున ఎక్కువ రుణాలు మంజూరు చేయించేందుకు కృషి చేసిన స్వయం సహాయక సంఘ వీఓఏలు 8 మందిని, డ్వాక్రా సంఘాల మహిళలు 8 మందిని, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఏడుగురిని దుశ్శాలువాతో సత్కరించారు. మిగిలిన లబ్ధిదారులకు కూడా ప్రభుత్వం తరుపున అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించి, త్వరితగతిన ఇళ్లను నిర్మించేలా కృషి చేయాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ కేశన సతీష్, హౌసింగ్ ఏఈ నాగరాజు, ఈఓపీఆర్‌డీ శ్రీనివాస్,ఏపీఎం బి శరత్ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

పెదవేగి : మండలంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎంపీడీఓ జి గంజిరాజ్ మనోజ్ అన్నారు. మండలస్థాయిలో వివిధ గ్రామాల్లో పనిచేసే ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలందించాలని చెప్పారు. పెదవేగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలతో, ఏఎన్ఎంలతో ప్రజారోగ్య పరిరక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో విధులు నిర్వహించే ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు ప్రతి రోజూ తప్పనిసరిగా గ్రామాల్లో ఫీవర్ సర్వే చేయాలని సూచించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. వేసవితో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెదవేగి పీహెచ్‌సీ డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతి ఇంటికీ మేలు



జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, నవరత్న పథకాలతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని, ఈ పథకాలే రానున్న ఎన్నికలలో వైస్సార్ సీపీ విజయానికి దోహదం చేస్తాయని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గృహసారథులు, పార్టీ ముఖ్యనేతలు, మండల ప్రజాప్రతినిధులతో మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 7 నుంచి నిర్వహించే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న నవరత్న పథకాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో గృహసారథులదే కీలకపాత్ర అన్నారు. ప్రతి ఇంటి వద్ద స్టిక్కర్ అతికించి, ప్రజా మద్దతు పుస్తకం అందజేయాలని సూచించారు. మీకు అందించే కిట్లను తీసుకెళ్లి నాలుగేళ్లలో పథకాలు ఆ కుటుంబానికి ఎన్ని అందాయో వివరించాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ ముఖ్య నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు గుండుగొలనులో వైఎస్సార్ ఆసరా సభ

భీమడోలు: గుండుగొలనులోని రైతు సహకార వేదిక వద్ద బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కులు పంపిణీ చేయనున్నట్టు భీమడోలు మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. గుండుగొలను, కోరుకొల్లు పంచాయతీల పరిధిలోని మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కులను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు చేతుల మీదుగా పంపిణీ చేస్తారన్నారు.

గోపినాథపట్నంలో నేడు ఆసరా సభ

ఉంగుటూరు: గోపినాథపట్నంలో బుధవారం వైఎస్సార్ ఆసరా సభ ఉదయం 9గంటలకు నిర్వహించనున్నట్టు పార్టీ మండల కన్వీనర్ మరడ మంగరావు తెలిపారు.ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సభకు చేబ్రోలు, గొల్లగూడెం, గోపినాథపట్నం, కంసాలిగుంట, యర్రమిల్లిపాడు, తిమ్మయ్యపాలెం, పందిరెడ్డిగూడెం, గోపాలపురం, నల్లమాడు, గ్రామాల డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొనాలని కోరారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని మంగరావు కోరారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు

ఉంగుటూరు : మోటారుసైక్లిస్టు మంగళవారం ఏలూరు నుంచి ఉండి వెళుతుండగా చేబ్రోలు వద్దకు వచ్చేసరికి అతడిని కారు ఢీకొంది. దాంతో మోటారుసైక్లిస్టుకు గాయాలవడంతో అతడిని 108 వాహనంలో తాడేపల్లిగూడెం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మోటారు సైకిల్ వెనుక కూర్చున్న వ్యక్తి అప్పటికే వాహనం దిగిపోవడంతో అతడు సురక్షితంగా బయటపడ్డాడు.

నాడు– నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంపీడీవో జీఎల్ఎన్‌వీ రాఘవన్, ఎంఈవో డి.సాంబశివరావు

భీమడోలు: నాడు– నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు రూపురేఖలు మారుతున్నాయని, మిగిలిన పనులను మరింత వేగవంతం చేయాలని భీమడోలు ఎంపీడీవో జీఎల్ఎన్‌వీ రాఘవన్ అన్నారు. భీమడోలు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంఈవో డి.సాంబశివరావుతో కలిసి ఆయన నాడు– నేడు పథకం నిధులు వినియోగం, పనుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎండీఎం నిర్వహణ తదితర అంశాలపై పాఠశాలల హెచ్‌ఎంలతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పేరెంట్స్ కమిటీతో సమన్వయపర్చుకుని చేసుకోవాలన్నారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో ఫిర్యాదు పెట్టెలను సక్రమంగా నిర్వహించాలన్నారు. నమోదైన ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. పాఠశాలల పారిశుద్ధ్యానికి అవసరమైన నిధులను పంచాయతీల ద్వారా అందిస్తామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కే మస్తాన్, ఎం.శరీన్; జి.బాలభాస్కర్, బాలిన సత్యనారాయణ, సోమయ్య, కె.తులసి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బేగం, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగనన్న'కు సిద్ధం కావాలి




కొవ్విడిలో కిట్లు అందిస్తున్న కన్వీనర్లు

నిడమర్రు: గ్రామ సచివాలయ పరిధిల్లో ఈనెల 7 నుంచి ప్రారంభించే మా నమ్మకం నువ్వే జగనన్నకు వైసీపీ శ్రేణులు సిద్ధం కావాలని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఈ కార్యక్రమానికి సంబంధించి బావాయిపాలెం, క్రొవ్విడి గ్రామాల్లోని గృహసారథులను, ప్రజా ప్రతినిధులను, వైసీపీ శ్రేణులను సమాయత్తం చేసే సమావేశాలు నిర్వహించి సంబంధించిన కిట్లను గృహసారథులకు అందించారు. ఈ సందర్భంగా మండల సచివాలయాల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీని తిరిగి అధికారంలోకి తెచ్చే బాధ్యతలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు భాగస్వామ్యులు కావాలన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో వలంటీర్లతోపాటు గృహసారథులు గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ధనుకొండ బుజ్జి తదితరులున్నారు.

నేడు అవగాహన సదస్సులు

మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమానికి సంబంధించి ఉదయం 9 గంటలకు చానమిల్లి, 10 గంటలకు అడవికొలనులోని రెండు సచివాలయాల వద్ద అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు.

బ్రెయిన్ ట్యూమర్ బాధితుడికి సీఎం సహాయ నిధి అందజేత



క్రాంతి ప్రసాద్‌కు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: గ్రామానికి చెందిన బర్నాన క్రాంతి ప్రసాద్ బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆర్థిక సమస్యల కారణంగా చికిత్స చేయించుకునేందుకు స్థోమత లేక ఇబ్బందిపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఇటీవల స్వయంగా క్రాంతిప్రసాద్ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి చూసి చలించిపోయారు. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దెందులూరు విచ్చేసిన సందర్భంగా క్రాంతి ప్రసాద్‌ను చూపించి అతని సమస్యను వివరించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చెప్పిన గంటలోపే వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1లక్ష చెక్కును కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌తో కలిసి ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి బాధితుడికి అందజేశారు. బ్రెయిన్ ట్యూమర్ మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సొంత ఖర్చుతో అంబులెన్స్‌ను ఏర్పాటు చేయించి క్రాంతిప్రసాద్‌ను హైదరాబాద్‌లోని సిటీ న్యూరో ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని డాక్టర్లతో మాట్లాడారు. ఆపరేషన్ కోసం ఎమ్మెల్యే సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ. 80 వేల ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. క్రాంతి ప్రసాద్ వైద్యచికిత్స కోసం రూ.1.80 లక్షలు మంజూరు చేయించడంతోపాటు, అంబులెన్స్ ఏర్పాటు చేసి ఆదుకున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బాధితుడి కుటుంబ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు.

డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లకు గెజిటెడ్ హోదా ఇవ్వాలి

దెందులూరు: రాష్ట్రంలోని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే (డివిజనల్ సర్వే అధికారి) అందరికీ గెజిటెడ్ హోదా కల్పించాలని ఏపీ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సొంగా రవీంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం గంగన్నగూడెంలో ఆయన మాట్లాడుతూ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లకు ఆఫీస్ రూం, కంప్యూటర్, ల్యాప్‌టాప్, అసిస్టెంట్లు, సౌకర్యాలను కల్పించాలన్నారు. ఈ అంశంపై రాష్ట్ర సంఘం నాయకులతో కలిసి ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తామన్నారు.

పారిశుద్ధ్యం, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి

గణపవరం: గ్రామాల్లో పారిశుద్ధ్యం, ఆరోగ్యంపై అవగాహన కల్పించి, ప్రజలను చైతన్యవంతులు చేయాల్సిన బాధ్యత ఆశవర్కర్లదేనని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు పులపర్తి సంతోష్,కిరణ్మయి అన్నారు. మంగళవారం ఆశడే సందర్భంగా గణపవరం పీహెచ్‌సీలో నిర్వహించిన ఆశవర్కర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో జాలాది విల్సన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో 24 గంటలూ వైద్య సేవలు

పెదవేగి : పీహెచ్‌సీలో ఇకపై 24 గంటలు వైద్య సేవలు అందుతాయని వైద్యాధికారి పి పూర్ణిమ తెలిపారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఆదేశాలతో పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు అదనంగా ఇద్దరు స్టాఫ్‌నర్స్‌లను జిల్లా వైద్యాధికారులు నియమించారని చెప్పారు. బి లావణ్య జిల్లా కేంద్ర ఆసుపత్రి నుంచి, బి ప్రశాంతకుమారిని పెదవేగి ప్రాథమిక వైద్యశాలకు బదిలీ చేయడంతో వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని డాక్టర్ తెలియజేశారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ఉంగుటూరు: మండలంలోని గుళ్లపాడుకు చెందిన దూలపల్లి జ్ఞాన సుందరి (40) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందింది. మార్చి 30వ తేదీన ఇంటి వద్ద కట్టెల పొయ్యిపై వంట చేస్తున్న జ్ఞానసుందరి పొరపాటున నైటీకి మంటలు అంటుకోవడంతో ఒళ్లంతా కాలిపోయింది. దీంతో స్థానిక ఆర్ఎంపీతో ఆమెకు చికిత్స చేయించారు. అయినా ఫలితం లేకపోవడంతో ఈ నెల రెండో తేదీన ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో విజయవాడకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె సోమవారం రాత్రి మృతిచెందింది. మృతురాలి అన్న నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చేబ్రోలు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

8 మంది జూదరుల అరెస్ట్

భీమడోలు: భీమడోలు పంచాయతీ శివారు ఆర్జావారిగూడెంలో పేకాట ఆడుతున్న 8 మందిని మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.4120 స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసామని ఎస్సై చావా సురేష్‌కుమార్ తెలిపారు.